# కాంగ్రెస్ వస్తే అధోగతే


- ఆ పార్టీ దశాబ్దాలు పాలించినా ప్రజలకు చేసిందేమీ లేదు
- బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి
- గౌడన్న ఆత్మీయ సమ్మేళనంలో మాజీ మంత్రి కెప్టెన్ లక్ష్మీకాంతారావు


చిగురుమామిడిలో మాట్లాడుతున్న మాజీ మంత్రి లక్ష్మీకాంతారావు

చిగురుమామిడి, నవంబర్ 16: కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణ అధోగతి పాలవుతుందని, బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని మాజీ మంత్రి కెప్టెన్ లక్ష్మీకాంతారావు అన్నారు. మండల కేంద్రంలో గౌడన్న ఆత్మీయ మండల స్థాయి సమ్మేళన కార్యక్రమం గురువారం మండల నాయకుడు ఆకుల మొగిలి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, దశాబ్దాలపాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. ఇప్పుడు వచ్చి కాంగ్రెస్‌కు ఓటు వేయాలని, ఒక చాన్స్ ఇవ్వాలంటూ ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ నాడు ఎంపీగా ఉన్నా గౌడ కులస్తుల సమస్యలు పట్టించుకోలేదన్నారు. తెలంగాణ రాగానే, సీఎం కేసీఆర్ గౌడ కులస్తుల సమస్యలను పరిష్కరించారని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం కులవృత్తులను కాపాడుతూ ప్రోత్సహిస్తున్నదన్నారు. మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ నియోజకవర్గానికి గోదావరి జలాలను తీసుకు వచ్చి సస్యశ్యామలం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు అన్యాయం చేసిందన్నారు. గీత కార్మికుల సమస్యలను పట్టించుకోని కాంగ్రెస్ ఓటు అడిగే అర్హతను కోల్పోయిందన్నారు. ఎన్నికల్లో గౌడ కులస్తులందరూ కారుగుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ హుస్నాబాద్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన సతీశ్‌కుమార్‌కు మరోసారి అవకాశం కల్పించాలన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కోడూరి సత్యనారాయణ గౌడ్, భీమదేవరపల్లి జడ్పీటీసీ వంగ రవీందర్ గౌడ్, కేడీసీసీబీ డైరెక్టర్ రవీందర్ గౌడ్, రాష్ట్ర నాయకుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, వివిధ గ్రామాలకు చెందిన గౌడ సంఘం అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశానికి హాజరైన గౌడ కులస్తులు

# మచ్చలేని నాయకుడు సతీశ్‌కుమార్


ఇంటింటా ప్రచారం చేస్తున్న ఇంద్రనీల్, నాయకులు


ఇంద్రనీల్ ను సన్మానిస్తున్న నాయకులు, కార్యకర్తలు

- ఎమ్మెల్యే తనయుడు వొడితెల ఇంద్రనీల్
- మండలంలో ఎన్నికల ప్రచారం
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు

కోహెడ, నవంబర్ 16 : హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్ మచ్చలేని నాయకుడని అతని తనయుడు వొడితెల ఇంద్రనీల్ అన్నారు. గురువారం మండలంలోని పరివేద, నకిరకొమ్ముల, శ్రీరాములపల్లి, తీగలకుంటపల్లి, చెంచల్‌చెర్వుపల్లి, గొట్లమిట్ల, నారాయణపూర్, విజయనగర్‌కాలనీ, వరికోలు, రాంచంద్రాపూర్, ఎర్రగుంటపల్లి, వింజపల్లి, కాచాపూర్, మైసంపల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఆయన మాట్లాడారు. హుస్నాబాద్ అభివృద్ధికి కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. మండలంలోని నారాయణపూర్ వింజపల్లి గ్రామాల్లో వొడితెల ఇంద్రనీల్ ఇంటింటి ప్రచారం నిర్వహించగా, కాంగ్రెస్, బీజేపీకి చెందిన యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ కొక్కుల కీర్తి, జడ్పీటీసీ నాగరాజు శ్యామల, ఫ్యాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు, ఏఎంసీ చైర్మన్ చైర్మన్ తిప్పారపు జ్యోతి, వైస్ ఎంపీపీ తడ్కల రాజిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, నాయకులు అబ్దుల్ రహీం, జాలిగాం శంకర్, తిప్పారపు నాగరాజు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేస్తున్న కోహెడ మండల విశ్వబ్రాహ్మణులు

## విశ్వబ్రాహ్మణుల సంఘం ఏకగ్రీవ తీర్మానం

కోహెడ, నవంబర్ 16 : మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఫ్యాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్‌రావు ఆధ్వర్యంలో సమావేశమైంది. కారు గుర్తుకు ఓటు వేస్తామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు తిప్పారపు నాగరాజు, నాయకులు లక్ష్మణ్ రావు, సుకుమార్‌రావు, తిప్పారపు నర్సింహస్వామి, ఉల్లెంగుల లక్ష్మీనారాయణ, లింగచారి, నరేశ్, సదానందం, తిప్పారపు రాములు, స్వామి, శ్రీనివాస్, రేవోజు రవీందర్, కనుకయ్య, సురేందర్ పాల్గొన్నారు.

## కెప్టెన్‌కు గొల్ల కురుమ సంఘం నాయకుల సన్మానం


చిగురుమామిడిలో కెప్టెన్ ను సన్మానిస్తున్న గొల్ల కురుమ సంఘం నాయకులు

చిగురుమామిడి, నవంబర్ 16: చిగురుమామిడి మండల కేంద్రంలో గొల్ల కురుమ సహకార సంఘం గ్రామ శాఖ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, కెప్టెన్ లక్ష్మీకాంతారావును గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి లక్ష్మీకాంతారావు మాట్లాడుతూ, గొల్ల,కురుమల కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక ఉపాధి అవకాశాలను కల్పించిందన్నారు. సీఎం కేసీఆర్ రాజకీయంగా వారికి అవకాశాలను కల్పించారని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలా చేయూతను అందిస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గొల్ల కురుమ సహకార సంఘం మండల అధ్యక్షుడు ముక్కెర సదానందం, ఉపాధ్యక్షుడు ముక్కెర మల్లేశం, ప్రధాన కార్యదర్శి అన్న సమ్మయ్య, డైరెక్టర్లు దరి మనోజ్, కాశవేని రాజు, కాశవేణి ఓదెలు, అనిల్‌తో పాటు బీఆర్ఎస్ నాయకుడు జిల్లా కొత్త శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, నాయకులు రామోజు కృష్ణమాచారి, సర్వర్ పాషా, సర్పంచులు బెజ్జంకి లక్ష్మణ్, జక్కుల రవి తదితరులు ఉన్నారు.

## ఇంటింటా బీఆర్ఎస్ ప్రచారం


దుద్దనపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

సైదాపూర్, నవంబర్16: మండలంలోని దుద్దనపల్లి గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్‌కు మద్దతుగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సోమారపు రాజయ్య, సర్పంచ్ తాటిపల్లి యుగేంధర్‌రెడ్డి గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, కారుగుర్తుకు ఓటేయాలని కోరారు. అలాగే ఎక్లాస్‌పూర్‌లో సిం గిల్‌విండో చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి, సర్పంచ్ కొత్త రాజిరెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చెల్మల్ల రాజేశ్వర్‌రెడ్డి ప్రచారం చేశారు. రాయికల్‌తండాలో సర్పం చ్ బర్మావత్ అక్షయాశ్రీనివాస్‌నాయక్, నాయకుడు బర్మావత్ శంకర్‌నాయక్ ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతిరెడ్డి హరీశ్ రావు, తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, కొంకట సంపత్, చిక్కుల సంపత్ ఉన్నారు.

## చిగురుమామిడి మండలంలో


పీచుపల్లిలో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎంపీపీ, మహిళా నాయకులు

చిగురుమామిడి, నవంబర్ 16: మండలంలో బీఆర్ఎస్ నాయకులు గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. పీచుపల్లిలో గ్రామ శాఖ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీపీ కొత్త వినీత, మాజీ ఎంపీపీ అందే సుజాత, సర్పంచ్ పీచు లీల, రేకొండ ఎంపీటీసీ కొత్తూరు సంధ్య, రామంచలో గ్రామ శాఖ అధ్యక్షుడు గీట్ల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఆర్‌బీఎస్ గ్రామ కో ఆర్డినేటర్ సిద్ధంకి రాజమల్లు, దాసరి సాంబయ్య, గుంటి తిరుపతి, రేకొండలో గ్రామ శాఖ అధ్యక్షుడు బిల్ల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నల్ల రాజేందర్ రెడ్డి, మామిడి రాజేశ్వరి, చాడ వేణుమాధవ్, గడ్డం అనిల్ తోపాటు వివిధ గ్రామాల్లో నాయకులు ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.